## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



చెక్కును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి

కందుకూరు, మార్చి 17: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వివరం లాంటిదని బీఆర్ఎస్ నాయకుడు, అగర్ మియగూడ మాజీ ఉప సర్పంచ్ వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన సునీత అనారోగ్యానికి గురికావడంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవడంతో ఆమెకు రూ.60 వేలు మంజూరైంది. చెక్కును సోమవారం గ్రామంలో సునీత భర్త రమేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం

ఖైరతాబాద్, మార్చి 17: సీఐటీయూ అనుబంధ నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూని యన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిమ్స్ సెక్యూరిటీ కార్యాలయం ఆవరణ లో జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసరావు, ఆధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వెంకటేశ్, ప్రవీణ్, డిప్యూ టీ సెక్రటరీగా శ్రీనివాస్, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఊర్మిళ బాలయ్య, న ర్సిం హా, లక్ష్మి, రాధిక, కోశాధికారిగా వెం కటేశులను ఎన్నుకున్నారు. త్వరలోనే నూత న కమిటీతో కలిసి డైరెక్టర్‌ను కలుస్తామని, తమ దీర్ఘకాలిక సమస్యలను వివరిస్తామని ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేశ్ తెలిపారు.

# దూషించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- బీఆర్ఎస్ నాయకులంటే అంత అలుసా: మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి
- అభివృద్ధి పనులను కావాలని అడ్డుకోవడం తగదని హితవు
- బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, పార్టీ నాయకులు

మన్సురాబాద్, మార్చి 17: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఇటీవల శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను తిరిగి మరోసారి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డికి నిరసన తెలియజేసేందుకు వెళ్లిన బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మనసురాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. మనసురాబాద్ డివిజన్ కేబీఆర్ కన్వెన్షన్ హాల్ ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మనసురాబాద్ డివిజన్లో చేపట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపన విషయంపై ముందస్తుగా కార్పొరేటర్‌కు సంబంధిత అధికారులు, కాలనీవాసులు తెలియజేశారని చెప్పారు. అభివృద్ధి పనుల శంకుస్థాపన విషయంపై సమాచారం ఇచ్చినా అధికారులతో కార్పొరేటర్ వెటకారంగా మాట్లాడారని తెలిపారు. కార్పొరేటర్ గతంలో అందుబాటులో లేని సమయంలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలను వాయిదా వేసుకున్న దాఖలాలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. మనసురాబాద్ కార్పొరేటర్ తాను మంజూరు చేయించిన నిధుల పనులకు తానే శంకుస్థాపన చేసుకోవాలనే తపనతో కావాలనే అభివృద్ధి పనుల శంకుస్థాపనకు హాజరుకాకుండా రాజకీయం చేశాడని ఆరోపించారు. అభివృద్ధి పనుల విషయంలో కలిసికట్టుగా పనిచేయాలి తప్ప.. ప్రజలను ఇబ్బంది పెట్టకూడదన్నారు. రెండోసారి శంకుస్థాపన చేసే విషయంలో కార్పొరేటర్‌ను ప్రశ్నించి నిరసన తెలియజేయడానికి వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణుల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించి అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా గాయాలపాలయ్యే విధంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. ఘటనలపై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎల్బీనగర్ డీసీపీతోపాటు రాచకొండ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారని తెలిపారు. కార్యక్రమంలో మన్సూరాబాద్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు సిద్ధగోని జగదీష్‌గౌడ్, భాస్కర్ యాదవ్, సిద్ధగోని నర్సింహగౌడ్, వెంకట్రావు, ఎల్లా స్వామి, చంద్రారెడ్డి, నరసింహయాదవ్, రవిగౌడ్ పాల్గొన్నారు.

## విద్యాధర్ చారికి 'సూక్ష్మ కళాజ్యోతి' అవార్డు



కార్యక్రమంలో భాగంగా వేంకటేశ్వరరావు చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ముంజంపల్లి విద్యాధర్ చారి

వనస్థలిపురం, మార్చి 17: ప్రముఖ సూక్ష్మ కళాకారుడు హస్తినాపురానికి చెందిన ముంజంపల్లి విద్యాధర్ చారికి మరో అవార్డు లభించింది. సర్ సీవీ రామన్ అకాడమి సేవా సాంస్కృతిక సంస్థ వారు ఉగాది పురస్కారాలను ప్రకటించారు. తన సూక్ష్మ కళతో అద్భుతాలు సృష్టించిన విద్యాధర్ చారికి సూక్ష్మ కళాజ్యోతి అవార్డుకు ఎంపిక చేశారు. ఆదివారం నగరంలోని హరిహర కళాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో వేలు వేంకటేశ్వరరావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అంతేగాకుండా సువర్ణ ఘంటా కంకణం, గోల్డ్ మెడల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కళను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన జ్యూరీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తాను తయారు చేసిన సూక్ష్మ కళాఖండాలతో మ్యూజయం ఏర్పాటు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అనితర సాధ్యమైన ఎన్నో కళాకండాలను రూపొందించామని తెలిపారు. ప్రభుత్వం సహకరిస్తే మ్యూజియం ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారంలో విఫలం

కందుకూరు, మార్చి 17: ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనట్లు సీపీఎం మండల అధ్యక్షుడు బుట్టి బాలరాజ్ తెలిపారు. సోమవారం కందుకూరు, రాచులూరు, లేమూరు ఆశ వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లను పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత, నెలకు రూ.18వేల వేతనంతోపాటు రూ.5లక్షల బీమా సౌకర్యాన్ని కల్పిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, 15 నెలలు గడిచినా అమలు చేయలేదని చెప్పారు. సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆశల సమస్యలను అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 19న కలెక్టర్ కార్యాలయం, 21న ప్రభుత్వ ఆసుపత్రుల ఎదుట ధర్నా, 24న హైదరాబాద్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశల సంఘం నాయకులు సరస్వతి, చంద్రకళ, ముంతాజ్ బేగం, అప్రోచ్, అనిత, రేణుక, శారద, మాధవి పాల్గొన్నారు.



కందుకూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ అధ్యక్షుడు బాల్‌రాజ్, ఆశ వర్కర్లు

## తుక్కుగూడ తై బజార్ వేలం




బడంగ్‌పేట్, మర్చి 17: తుక్కుగూడ తై బజార్ వేలం కమిషనర్ వాణిరెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. వేలంలో 9 మంది పాల్గొన్నారు. రూ. 1,69,78000 లకు మద్దుల చంద్రశేఖర్‌రెడ్డి దక్కించుకున్నారు. రావిరాల వేలంపాటను రద్దు చేశారు. కార్యక్రమంలో మేనేజర్ పర్వతాలు, మల్లేష్ తదితరులు ఉన్నారు.

**21న కందుకూరు సంత వేలం**

కందుకూరు: ఈ నెల 21న కందుకూరు సంతను వేలం వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సురేందర్‌గౌడ్ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు పంచాయతీ ప్రత్యేక అధికారి ఎండీఓ సరిత ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనాలని సూచించారు.

గోడౌన్ / CNF స్థలం కావలెను
హైదరాబాద్, ఆటోనగర్‌లో ఎరువులను నిల్వ చేయుటకు 1000 చ.అడుగుల గోడౌన్/CNF స్థలం కావలెను. ఆసక్తిగల పార్టీలు సంప్రదించండి:
Ph: 7888044272




## ఆంజనేయ ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న సామాజిక సేవావేత్త చిలుక ఉపేందర్‌రెడ్డి

ఆర్కేపురం, మార్చి 17: ఆర్కేపురం డివిజన్ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సీతారామచంద్రస్వామి మూల మంత్ర సహిత మన్యుసూక్త హోమం, పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలకు సామాజిక సేవా విత్త చిలక ఉపేందర్‌రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ దేవాదాయశాఖ అధికారిణి *ఉమారాణి, జగిని రమేష్, తలాటి రమేష్ నేత, శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్ కుమార్, సాయి కుమార్, రాజు శ్రీ వాత్సవ్, లింగ స్వామి, శ్యామ్ సుందర్, హరీష్ కుమార్, భగత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణలో మాలలకు అన్యాయం జరగొద్దు



ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను సన్మానిస్తున్న తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక అధ్యక్షుడు బేర బాలకిషన్

బడంగ్‌పేట్, మార్చి 17: తెలంగాణ శాసనమండలి సభ్యులుగా నూతనంగా ఎన్నికైన అద్దంకి దయాకర్‌ను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక అధ్యక్షుడు బేర బాలకిషన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ మాల సంఘాల నాయకులు మాదరి శివకుమార్, దార సత్యం తదితరులు శాలువాతో సన్మానించి సత్కరించారు. మాలలకు జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని కోరారు. రాజ్యాంగబద్ధంగా జరగవలసిన అంశాలను ఏకపక్షంగా జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతం పెంచే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. మాలల్లో చాలామంది వెనుకబడి ఉన్నారని గుర్తుచేశారు. మాలలకు, ఉపకులాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత మాల ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించినట్లు బాలకిషన్ తెలిపారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



మలక్ పేట, మార్చి 17: విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని దిల్ సుఖ్ గర్ ఐడీయల్ మహిళా డిగ్రీ కళాశాల వైస్‌చైర్మన్ కసిరెడ్డి మాలతిరెడ్డి అన్నారు. సోమవారం కేకే గార్డెన్స్‌లో డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు నిర్వహించిన ప్రస్తావ్ 2కే 25 ఫేర్ వెల్‌డే వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. పట్టుదలతో దేనినైనా సాధించవచ్చునని అన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధనకు కృషి చేస్తే తప్పకుండా విజయాలు మీ సొంతమవుతాయని తెలిపారు. శాస్త్ర, సాంకేతిక రంగాలు కొత్త పుంతలు తొక్కుతున్న నేటి తరుణంలో పోటీ ప్రపంచంలో ఉపాధి అవకాశాలు లభించాలంటే ఎంచుకున్న అంశాల్లో ప్రావీణ్యత, ఉత్తమ ప్రతిభ ఎంతో అవసరమని అన్నారు. డిగ్రీ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మూడో సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు ఆట, పాటలతో ఆడి, పాడి ఎంజాయ్ శారు. అనంతరం కళాశాల కార్యదర్శి సీతారామరెడ్డి మాట్లాడుతూ విద్య వికాసాన్ని పెంపొందిస్తుందని, వికాసం ఉజ్వల భవిష్యత్తును ప్రసాదిస్తుందని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి వారికి అన్ని విధాల అండగా నిలవాలని ఆయన సూచించారు. విద్యార్థులకు ఉన్నత విద్యతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఐడీయల్ మహిళా డిగ్రీ కళాశాల ముందుంటుందన్నారు. వివిధ అంశాల్లో ప్రతిభను చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీణా రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి



రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

మలక్ పేట, మార్చి 17: రూ. 6000 కోట్ల బడ్జెట్‌తో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యువ వికాసం స్కీంలో వికలాంగులకు ప్రాధాన్యతను ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ చైర్మన్ ఎల్. గోపాల్‌రావు, వైస్‌చైర్మన్ అందే రాంబాబు, అధ్యక్షుడు కాళ్ల జంగయ్య అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల మాదిరిగానే వికలాంగుల కార్పొరేషన్ కూడా 25శాతం బడ్జెట్‌ను కేటాయించి వికలాంగుల కార్పొరేషన్ ద్వారా దివ్యాంగులకు లోన్లు అందించాలని కోరుతూ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యకు వీహెచ్‌పీఎస్ నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు ప్రాధాన్యత నుంచి ఐదు శాతం బడ్జెట్ వికలాంగులకు కేటాయించి కార్పొరేషన్ ద్వారానే అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల మాదిరిగానే దివ్యాంగుల కార్పొరేషన్‌కు కూడా ఐదు శాతం నీళ్లు కేటాయించాలని వారు కోరారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం 25శాతం బడ్జెట్‌ను కేటాయించి వికలాంగుల కార్పొరేషన్ ద్వారా లోన్లు మంజూరు చేయాలని వారు కోరారు.

# చేవెళ్ల డిక్లరేషన్ అమలుపై అసెంబ్లీలో చర్చించండి



ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, వివిధ సంఘాల నేతలు

హిమాయత్‌నగర్, మార్చి 17: కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించినందున వాటిపై అసెంబ్లీలో చర్చించాలని వివిధ దళిత సంఘాలు సోమవారం వినతిపత్రాలు ఇచ్చారు. హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ శాసన సభ ఆవరణలో సీపీఐ శాసన సభాపక్ష నేత కూనంనేని సాంబశివరావుకు, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు వినతిపత్రాలు అందజేశారు. అసెంబ్లీలో చర్చిస్తామని ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. దళిత సంఘాల నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకం స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పి.. నేటికి కార్యరూపం దాల్చలేదని, బడ్జెట్‌లో మొక్కుబడిగా ని ధులు కేటాయించి చేతులు దులుపుకునేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్లు 18 శాతం పెంచుతామని విస్మరించిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌ను మాల, మాదిగ, ఉపకులాల కార్పొరేషన్లుగా విభజిస్తామని చెప్పి పట్టించుకోవడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు తక్షణ సహాయం, నష్టపరిహారం అందించడం లేదని వారు విమర్శించారు. న్నారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి కల్పన, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైబాబా, నగర కార్యదర్శి సుబ్బారావు, మాల సంక్షేమ సంఘం నేత బత్తుల రాంప్రసాద్, డీబీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహా, శివలింగం పాల్గొన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ చేశాం: మంత్రి శ్రీధర్ బాబు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

బడంగ్‌పేట్, మార్చి17: రెండు లక్షల రుణమాఫీ చేయలేదని బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తుందని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ జిల్లా రైతుల త్యాగమే పరిశ్రమలు రావడానికి కారణమైందన్నారు. రైతులకు ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. బీజేపీ సోషల్ మీడియా దుష్ప్రచారంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కృష్ణానాయక్, వైస్ చైర్మన్ యాదయ్య, సభ్యులు పుష్ప, ప్రశాంత్ కుమార్, యుగేందర్, సురేందర్, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జావేద్, బిక్షపతి, పాండురంగారెడ్డి, యాదయ్య, ధన్పాల్‌రెడ్డి, పాండు, తదితరులు ఉన్నారు.

## పెండ్లి చేసుకుంటానని మోసం

వెంగళరావునగర్, మార్చి 17 : ప్రేమించానని, పెండ్లి చేసుకుంటానని నమ్మించి.. పలుమార్లు లైంగికదాడికి పాల్పడి మోసం చేసిన ప్రియుడిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. అమీర్‌పేట్‌లోని ఓ ల్యాబ్‌లో రిసెప్షనిస్ట్‌గా ఓ యువతి (22) పనిచేసింది. అదే ల్యాబ్‌లో ఏపీ, విశాఖపట్నానికి చెందిన శివకోటి పవన్ కుమార్ డెంటల్ టెక్నీషియన్‌గా పనిచేసేవాడు. రెండు నెలల తర్వాత ప్రేమిస్తున్నానని చెప్పిన ప్రియుడి ప్రేమను ఆమె అంగీకరించింది. పెండ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో పెండ్లి చేసుకుందామని ఆ యువతి కోరగా.. దాటవేస్తూ వచ్చాడు. ఇటీవల నిలదీయగా పెండ్లి చేసుకోనని చెప్పాడు. దీంతో పవన్ కుమా ర్ చెల్లి, అతని బావతో మాట్లాడి పెద్దల సమక్షంలో పంచాయితీ చేపట్టగా పెండ్లి చేసుకుంటానని.. అయితే ఐదేండ్లు ఆగు.. అప్పుడు ఆలోచించుకుని చెప్తానన్నాడు. ఆ తర్వాత నిన్ను పెండ్లి చేసుకునేదే లేదని తెగేసి చెప్పాడు. దీంతో బా ధిత యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టింది.

# తొమ్మిది గ్రామాలను ఫోర్త్‌సిటీలో కలపాలి



కందుకూరు, మార్చి 17: మండల పరిధిలోని తొమ్మిది పంచాయతీలను ఫోర్త్‌సిటీలో కలపాలని అఖిలపక్ష నాయకులు కోరారు. మంగళవారం మహేశ్వరంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మండలంలో 35 గ్రామపంచాయతీలకు గాను 26 గ్రామ పంచాయతీలను ఫోర్త్ సిటీలో కలిపారని మిగిలిన తొమ్మిది గ్రామపంచాయతీలు నేదునూరు. బాచుపల్లి, జైత్వారం, పులిమామిడి, దన్నారం, చిప్పలపల్లి, మురళి నగర్, పెద్దమ్మ తండా, దావూద్ గూడ. కలపడం లేదని ఆయనకు సూంచారు. ఒకటిగా ఉన్న మండలాన్ని రెండు భాగాలుగా విభజించడం సమంజసం కాదనిన్నారు. దీంతో తమ గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి వెళ్తానని తెలిపారు. మండలాన్ని విడదీయకుండా తొమ్మిది పంచాయతీలను ఫోర్త్‌సిటీలో విలీనం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, డైరెక్టర్ సాద పాండురంగారెడ్డి, సీపీఎం బుడ్డీరపు శ్రీనివాస్, బీఆర్ఎస్ నేతలు శ్రీధర్, వెంకటేష్ నరసింహ ,రవీందర్‌గౌడ్, గణేష్, ఆంజనేయులు, బాలయ్య, రాకేష్‌గౌడ్, మాధవరెడ్డి, బాబు, చంటి, హిందూ, ఆరోగ్యరెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

# విద్యార్థులే దేశ ప్రగతికి రథచక్రాలు



మన్సురాబాద్, మార్చి 17: ప్రపంచవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా బోధనలు చేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నట్లు బచ్పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజినల్ డైరెక్టర్ కే.రూపారెడ్డి తెలిపారు. మన్సురాబాద్ బచ్పన్ స్కూల్ స్నాతకోత్సవ వేడుకలను సోమవారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. రీజినల్ డైరెక్టర్ రూపారెడ్డి, అకాడమిక్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సునీత, కోఆర్డినేటర్ నాగలక్ష్మి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రూపారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే దేశ ప్రగతికి రథచక్రాల లాంటివారని వారిని సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం పట్టాలను అందజేశారు. బచ్పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ అడ్మిన్ బృందం, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.